RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 06 సోమవారం సంపుటి : 27 సంచిక : 246



2లో

## నా బూత్..నా బాధ్యత కమిటీ తో దామచర్ల

## సామాజిక సాధికార బస్సు యాత్ర కు సర్వం సిద్ధం

### - స్వాగత ఫ్లెక్సీలతో కలకలలాడుతున్న ప్రధాన వీధులు



2లో

## సొంత గూటికి చేరిన వార్డు మెంబెర్

### శివ..గృహ సారధి నాగూర్


### - ఒత్తిళ్ల తోనే పార్టీ మారాం




అగ్ని న్యూస్, కంభం: బేస్తవారిపేట బీసీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు 7 వార్డు మెంబెర్ దూదేకుల శివ,గృహ సారది సభ్యుడు దూదేకుల నాగూర్‌లు ఆదివారం తిరిగి సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మార్కాపురం జవహర్ నగర్ కాలనీ లోని ఎమ్మెల్యే  అన్నా నివాసంలో ఎమ్మెల్యే ని కలువగా ఎమ్మెల్యే అన్నా వారికీ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి స్వాగతించారు. 2లో

# అవినీతి ఊబిలో కూరుకుపోయిన జగన్ సర్కార్

### - మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో వైసిపి నాయకులు ఇసుక మాఫియా, మద్యం మాఫియా, సిమెంట్ మాఫియా, మట్టి మాఫియా గా  తయారై ప్రజల పాలిట జలగల్లా తయారయ్యారని వారికి సంపాదన తప్ప ప్రజా సమస్యల  మీద ఎటువంటి శ్రద్ధ లేదని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని 11వ వార్డ్ లో "బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ"కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు.    కందుల మాట్లాడుతూ గతంలో మేము సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటి సరఫరా చేసామని, ఉచిత అంబులెన్స్ లు, గర్భిణీ సోదరీ మణులకు సీమంతాలు,అక్క చెల్లెలకు చీరలు పంపిణీ చేశామని ఈ వైసీపీ నాయకులు సొంత నిధులు ఒక్క రూపాయి అయినా ప్రజలకోసం ఖర్చు పెట్టారా 2లో

## నా బూత్..నా బాధ్యత కమిటీ తో దామచర్ల

అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయం నందు ఆదివారం నా బూత్ నా బాధ్యత కమిటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం లోని క్లస్టర్ 6,7 పరిధిలోని నా బూత్ నా బాధ్యత కమిటీలోని సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ పరిధిలోని ఓటర్లతో, కమిటీ ప్రతినిధులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ పోవాలి అని అన్నారు. వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులపై వత్తిడి తీసుకుని వచ్చేలా పని చేయాలని అన్నారు. సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్ర కు సర్వం సిద్ధం

అగ్ని న్యూస్,మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర నేటి మధ్యాహ్నం 12 గంటలకు మార్కాపురం చేరుకోనుంది. ఈ సందర్భంగా బస్సు యాత్రకు మార్కాపురం పట్టణంలో భారీగా స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బహిరంగ సభ జరిగే పాత బస్టాండ్ సెంటర్లోని గడియార స్తంభం సెంటర్లో ఏర్పాట్లను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. సామాజికంగా అన్ని వర్గాల సాధికారత సాధించామని, అందుకే బస్సుయాత్ర ద్వారా ప్రజలకు సాధికారత విశేషాలను చెప్పనున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సొంత గూటికి చేరిన వార్డు మెంబెర్

ఈ సందర్భంగా వార్డు మెంబర్,గృహ సారధి సభ్యులు మాట్లాడుతూ ఆవేశం,ఒత్తిళ్ల తోనే పార్టీ మారడం జరిగిందన్నారు. మేము గత పది సంవత్సరాల నుండి వైస్సార్ పార్టీలోనే ఉన్నామన్నారు.రాబోయే ఎన్నికల్లో జగనన్న,ఎమ్మెల్యే అన్నా విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## అవినీతి ఊబిలో కూరుకుపోయిన జగన్ సర్కార్

అని ప్రశ్నించారు.వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి నాయకులు ఎవరి ఆస్తులు కొట్టేద్దామా, ఎవరిఇళ్ళు కూల్చేద్దామా, ఎలా సంపాదిద్దామా అనే ఆలోచన తప్ప ప్రజల బాధలు పట్టవని ఆక్షేపించారు.ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే వైసీపీ నాయకుల ఆస్తులు పెరుగుతాయే తప్ప ప్రజలను పాతాళానికి తొక్కుతారని ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం, జనసేనప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, నాలి కొండయ్య యాదవ్, ఆలంపల్లి శ్రీనివాస్, గఫార్ ,మస్తాన్, పఠాన్ ఇబ్రహీం, అంజన్ సింగ్,11 వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :



## టిడ్కో గృహాలను సందర్శించిన బీజేపీ నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణ పేదలకు సొంతఇల్లును నిర్మించే విషయంలో జాప్యం చేస్తున్న వైయస్ఆర్సీపీ ప్రభుత్వం తీరును ఎండగడుతూ బీజేపీ నాయకులు ఆదివారం టిడ్కో గృహాలను సందర్శించారు. బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు నేతృత్వంలో పార్టీ నాయకులు గృహాలను సందర్శించి, ప్రభుత్వ అలసత్వం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజలు అద్దెలు కట్టుకోలేక అవస్థలు పడుతున్నా,వైయస్సార్సీపీ ప్రభుత్వానికి ఏది పట్టటం లేదు అని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలు బాగుండాలని టిడ్కో గృహాలను మంజూరు చేసింది అని అన్నారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టిస్తు, గృహ నిర్మాణాలను గాలికి వదిలేసింది అని అన్నారు. మార్కాపురం పట్టణ పరిధిలో దాదాపు 920 టిట్కో గృహాలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు తెలిపారు.2016 నుండి ఇప్పటికీ ఇల్లు లు రాష్ట్రప్రభుత్వాలు నిర్మిస్తూనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. బయట అద్దెలు కట్టుకోలేక లబ్ధిదారులు వీటికి 5000 నుండి 25 వేలు వరకు డిపాజిట్ లు చెల్లించి మరింత నష్టపోయారని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతల కృష్ణ, ఎం చిన్నయ్య, మద్దెల లక్ష్మీ, కడియం రామయ్య, టి మల్లికార్జున్, ఏవి సుబ్బారావు, ఎస్ వెంకటేశ్వర రెడ్డి ,సుధా నాయుడు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కాలనీకి రోడ్డు.. బోరు వేయించండి

### - మున్సిపల్ చైర్మన్ ను కోరిన విశ్వబ్రాహ్మణులు



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని పెద్ద నాగులవరం రోడ్డులో గల విశ్వబ్రాహ్మణ కాలనీ రోడ్డు మొత్తం గుంతల మయమై ఉన్నది. వర్షాలు పడినప్పుడు ఆ రోడ్డులో మోటార్ సైకిల్ పైన వెళ్లే వాళ్ళు, ముసలివారు జారీ ఆ పక్కనే ఉన్న కాలువలో పడటం జరుగుతున్నది. ఆ రోడ్డు అంచు వెంబడి పిచ్చి చెట్లు ఎక్కువగా పెరిగి ఆ రోడ్డు కనపడకుండా తయారైనది. అంతేకాక ఎక్కువగా పాములు ఇళ్లలోకి వస్తున్నవి. అక్కడ నివసించే కాలనీవాసులు పిల్లలు గత 15 సంవత్సరాలుగా అత్యంత దుర్భర పరిస్థితుల లో నివసిస్తున్నారు. గత ఎన్నికల సమయంలో రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చి యున్నారు. కావున కాలనీవాసుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని దయచేసి రోడ్డు వేయించాలి అని కాలనీవాసులు మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు.అలాగే నాగులవరం రోడ్డులో గుండ్ల కమ్మ ఒడ్డున మాజీ శాసనసభ్యులు కెపి కొండారెడ్డి, అప్పటి ఆర్డీవో ద్వారా విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రం (స్మశానవాటిక ) కోసం కొంత స్థలాన్ని కేటాయించి యున్నారు. విశ్వబ్రాహ్మణులు సనాతన, వైదిక ధర్మాలు పాటిస్తూ దహన సంస్కారముల పిదప అక్కడే స్నానాదులు ముగించుకునే సాంప్రదాయం ఉన్నది. అక్కడ నీటి వసతి లేనందున బోర్ పాయింట్ వేయిం,చి మోటార్ బిగించి నీటి వసతి కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రహ్మంగారి గుడి కమిటీ అధ్యక్షులు గుంటూరు శివ నాగేంద్ర కుమార్, విశ్వబ్రాహ్మణ కాలనీ అధ్యక్షులు బంగారు మల్లికార్జున,గౌరవ అధ్యక్షులు బార్లకుంట విశ్వరూపచారి,విశ్వబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ లో భగవద్గీత కంఠస్థ పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం: వచ్చే నెల 10వ తేదీన ప్రఖండ స్థాయి గీత పోటీలు, 24వ తేదీ న జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి చిన్న వీరారావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని నాగులవరం రోడ్డు లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం లో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గీత పోటీల నిర్వహణ గురించి చర్చించారు. పోటీలు పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల వెంకచ్చమ్మ ఆలయంలో నిర్వహించబోతున్నామని తెలిపారు. అనంతరం మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి చేతులమీదుగా గీతాపోటీల పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుంటక వనజాక్షి, ఇమ్మడిశెట్టి చిన్న వీరారావు, నర్లా వెంకటరెడ్డి, యక్కలి కోటేశ్వరరావు, లక్ష్మీ దేవి,గోరంట్ల చిన్న వెంకట రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



అగ్ని న్యూస్, తర్లుపాడు: విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు జాతీయ రహదారి పక్కన ఉన్న మొబైల్ క్యాంటీన్లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న తర్లుపాడు ఎస్సై వేముల సుధాకర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఎస్సై వేముల సుధాకర్ కథనం ప్రకారం మృతుడి పేరు బాలయ్య,కలుజువ్వలపాడు ప్రధాన రహదారి పక్కనే గల మొబైల్ క్యాంటీన్లో పని చేస్తూశనివారం రాత్రి సమయంలో విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లుతెలిపారు. మృతుడు బాలయ్య ను మూడు రోజుల క్రితం కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన మొబైల్ క్యాంటీన్ నిర్వాహకుడైన ఉమ్మారెడ్డి వెలిగొండారెడ్డి తన క్యాంటీన్లో వంట మాస్టర్ గా పని చేయుట కొరకు గుంటూరు గాంధీ పార్క్ సమీపం నుండి తీసుకొచ్చినట్లు తెలిపారు.మృతుడు బాలయ్య గుంటూరు నివాసిగా మొబైల్క్యాంటీన్ నిర్వాహకుడికి తెలిపినట్లు, మృతుడికి సంబంధించిన పూర్తి వివరములు తెలియాల్సి ఉందని తెలిపారు. మృతుడు మరణించిన సమయంలో గోధుమ రంగు కలర్ గల జీన్స్ ప్యాంటు,నీలిరంగు టీ షర్టు ధరించినట్టు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు, తర్లుపాడు పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు.



## హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు నిత్యవసర సరుకుల పంపిణీ

అగ్ని న్యూస్, మార్కాపురం: నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు ఏదో ఒక సేవా కార్యక్రమంతో ముందుకు సాగుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఆదివారం మార్కాపురం పట్టణానికి చెందిన "కొండమ్మ "అనే మహిళకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసింది. కొండమ్మ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో కాలు విరిగి ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక వచ్చే పింఛన్ మీద ఆధారపడి బ్రతుకు జీవనం ఇబ్బందిగా మారడంతో తక్షణమే స్పందించి పసుపులేటి అల్లూరయ్య, కాసుల ప్రవీణ్ కుమార్ దాతల సహకారంతో బియ్యము,నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి, హోం గార్డ్ చెన్నుపల్లి కాశయ్య తెలిపారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన అల్లూరయ్య, ప్రవీణ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, కొండమ్మ కాలు ఆపరేషన్ చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నది కావున ఎవరైనా దాతలు కొండమ్మ కాలు ఆపరేషన్కు ఆర్థిక సహాయం అందించగలరని మనవి చేశారు.ఎవరైనా దాతలు కొండమ్మకు ఆర్థిక సహాయం అందచేయాలని భావిస్తే 9603580633 నెంబర్ ని సంప్రదించవలసినదిగా హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య కోరారు.

## ప్రగళ్ళపాడులో భవిష్యత్తుకు గ్యారెంటీ



అగ్ని న్యూస్, పెద్దారవీడు:పెద్దారవీడు మండలం బద్వీడు పంచాయతీ పరిధిలోని ప్రగల్లపాడు గ్రామంలో ఆదివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి గూడురి ఎరిక్షన్ బాబు పాల్గొని. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు, ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పెద్దారవీడు మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జెడ్డా రవి, మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు, దేవరాజు గట్టు ఎంపిటిసి దండ వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ బీసీ నాయకులు మూఢమంచు కొండ గురవయ్య, యూనిట్ ఇన్చార్జి కంచర్ల తిరుపాలు, నక్క శీను, మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బిజీ సెల్ అధికార ప్రతినిధి తోకల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు పాముల పోతరాజు, మండల బీసీ నాయకులు కోనంగి పాలంకయ్య,కత్తి కార్తీక్, ఐ టి డి పి మూడమంచు చిన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పెండింగ్ లో ఉన్న కరువు భత్యం చెల్లించాలి

### - ఆపస్ డిమాండ్



అగ్ని న్యూస్, ఒంగోలు: జులై 2023 నుండి అమలు కావాల్సిన పి ఆర్సీ ఆలస్యం అవుతున్నందున,వెంటనే ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న కరువు భత్యం చెల్లించాలి అని ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శ్రావణకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రకాశం జిల్లా కోర్ టీమ్ సమావేశం జిల్లా అధ్యక్షులు కె. మల్లికార్జున రావు అధ్యక్షతన ఒంగోలులోని ఆపస్ జిల్లా కార్యాలయం లో జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్. బాలాజీ మాట్లాడుతూ 117 జీ.ఓ వలన రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉపాధ్యాయ ఖాళీలు లేకుండా పోయాయని, పాత పద్ధతి లోనే ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ఉండాలని కోరారు. అదే విధంగా ప్రధానోపాధ్యాయుడు,వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు తొలగించిన ఉన్నత పాఠశాలల్లో తిరిగి ఆ పోస్ట్ లను మంజూరు చేయాలని కోరారు. అధ్యక్షత వహించిన మల్లికార్జున మాట్లాడుతూ ఒకటవ తేదీన జీతాలు చెల్లించవలసిన పరిస్థితి నుండి 5 తేదీ అయినా జీతాలు రాలేదని ఈ పరిస్థితి నుండి ప్రభుత్వం బయటపడి 1 వ తేదీన జీతాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి. దిలీప్ చక్రవర్తి, కోశాధికారి బి.వి.యస్. గుణప్రసాద్, కోర్‌కమిటీ సభ్యులు వి. చంద్రశేఖర్, కె. నరసింహం పాల్గొన్నారు.

## బాబు తోనే భవిష్యత్తుకు గ్యారంటీ



అగ్ని న్యూస్, మార్కాపురం: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మనందరి భవిష్యత్తు కు గ్యారెంటీ ఉంటుందని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతమ్మ అన్నారు. మండలంలోని మిట్టమీదిపల్లి గ్రామంలో ఆదివారం ఆమె బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేస్తూ భవిష్యత్తు గ్యారెంటీ పదకాలను వైసిపి ప్రభుత్వం భూ అక్రమాలకు పాల్పడి రైతులను ఇబ్బంది పెడుతున్నారని మీ అందరి భవిష్యత్ బాగుండాలంటే 2024 ఎలక్షన్లో కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు,తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు బొగ్గు శేఖర్ రెడ్డి, దూదేకుల మస్తానయ్య, రమణారెడ్డి, మార్కాపరం మండలం తెలుగుదేశం నాయకులు మిట్టమీద పల్లి గ్రామం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




స్వాగతం..... సుస్వాగతం
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన
సామాజిక, సాధికారిక బస్సు యాత్ర
లో భాగంగా నేడు మార్కాపురం పట్టణానికి విచ్చేయుచున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు వై విజయసాయిరెడ్డి,
రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్,
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగ నాగార్జున,
రాష్ట్ర బీసీ నాయకులు ఎమ్మెల్యే పి పార్ధసారథి,
రాష్ట్ర మైనారిటీ నాయకులు కర్నూల్ నగర ఎమ్మెల్యే హాఫీస్ ఖాన్ గార్ల కు
మరియు పార్టీ నాయకులకు
స్వాగతం
సుస్వాగతం
సామాజిక సాధికార యాత్ర
శ్రీ కె.పి. నాగార్జున రెడ్డి
శాసన సభ్యులు - మార్కాపురం
ప్రజలకు మరింత చేరువకావడమే
ఈ బస్సు యాత్ర ఉద్దేశం
శ్రీమతి చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్
వైస్ చైర్మన్ 2 మార్కాపురం మునిసిపాలిటి




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)